## క్లుప్తంగా

### విలీన సభను విజయవంతం చేయాలి



ఆర్మూర్: ఖమ్మంలో జిల్లాలో మంగళవారం జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గాల విలీన సభను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్ పిలుపునిచ్చారు. పట్టణంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో సోమవారం పీడీఎస్‌యూ విలీన సభ కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రిన్స్ మాట్లాడుతూ.. పీడీఎస్‌యూ ఓయూలో ఏర్పడి నేడు దేశవ్యాప్తంగా పీడిత విద్యార్థుల పక్షాన పోరాడుతుందన్నారు. విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు అన్ని వర్గాల ప్రజలు విలీన సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు హుస్సేన్, రహమాన్, కళ్యాణ్, సాయిచరణ్, మనోజ్, శ్రీనాథ్, లక్కీ, నిఖిల్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఆడియోను బయటపెట్టాలి



ఆర్మూర్‌టౌన్: మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి మాట్లాడుకున్నట్లు చెబుతున్న 9నిమిషాల ఆడియోను బీజేపీ ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి బయటపేట్టాలని మార్కెట్ కమిటి చైర్మన్ సాయిబాబాగౌడ్ డిమాండ్ చేశారు. ఆర్మూర్‌లోని ప్రెస్‌క్లబ్ సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినయ్‌రెడ్డిపై ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. వినయ్‌రెడ్డి, జీవన్‌రెడ్డితో కనీసం 9సెకండ్లు కూడా మాట్లాడలేదన్నారు. నారా లోకేష్‌ను రాకేష్‌రెడ్డి ఎందుకు కలిశారో చెప్పాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే పోటీ పడాలన్నారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ విట్టం జీవన్, పండిత్ పవన్, కొంతమురళి, చిన్నారెడ్డి, భూపేందర్, చిట్టి రెడ్డి, మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వాహనాలు సీజ్



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో సౌండ్ పొల్యూషన్ చేస్తున్న 7 ద్విచక్ర వాహనాలను సోమవారం ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ సీజ్ చేశారు. అలాగే న్యూసెన్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఎవరైనా బైక్ సైలెన్సర్ మాడిఫై చేసి సౌండ్ పొల్యూషన్ చేస్తే బైక్‌ను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కూరగాయల సాగుకు ప్రోత్సాహం



బోధన్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం కూరగాయల సాగుకు ప్రోత్సాహం అందిస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రైతు వేదిక భవనంలో సోమవారం ఆయన రైతులతో కూరగాయల సాగుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సన్న, చిన్నకారు రైతులకు కూరగాయల సాగు లాభదాయకంగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ అంకు సంధ్యదామోదర్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నాయకులు నాగేశ్వర్‌రావు, తూము శరత్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాలపై అవగాహన



ఆర్మూర్‌టౌన్: మండలంలోని అంకాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. సెల్‌ఫోన్‌లో వచ్చే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్, గ్రామస్తులు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# నత్తనడకన జీపీ భవన నిర్మాణం

- నెహ్రూనగర్‌లో రెండేళ్ల క్రితం పనులకు శంకుస్థాపన
- ఆరు నెలల క్రితం పనులు ప్రారంభం



నెహ్రూనగర్‌లో కొనసాగుతున్న పంచాయతీ భవన నిర్మాణ పనులు

బాల్కొండ: మెండోరా మండలంలోని నూతన గ్రామ పంచాయతీ నెహ్రూనగర్ కాలనీ జీపీ భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. రెండేళ్ల క్రితం పనులకు శంకుస్థాపన చేయగా, ఆర్నెళ్ల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. కానీ పనులు పూర్తికాకపోవడంతో నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో అంటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రూ.20లక్షల నిధులు..**

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త గ్రామ పంచాయతీల్లో భాగంగా నెహ్రూనగర్ కాలనీ గ్రామ పంచాయతీగా ఏర్పడింది. ఆరు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మించలేదు. 2023లో ఉపాధి హామీ పథకం నిధులు రూ. 20లక్షలు మంజూరు చేసింది. కానీ పనులు మాత్రం ఆరు నెలల క్రితం ప్రారంభించారు. కానీ నత్తకు నడక నేర్పేలా పనులు సాగడంతో మూడు రోజులు ముందుకు.. ఆరు రోజులు వెనక్కు అన్న చందంగా సాగుతున్నాయి. ఇప్పటికీ స్లాబ్ పనులు పూర్తయ్యాయి. గోడలకు ప్లాస్టరింగ్ చేపట్టాల్సి ఉంది. మిగత పనులు ఇంకా ప్రారంభం కాలేదు.

**నాణ్యత లోపం..**

భవన నిర్మాణ పనుల్లో నాణ్యత దెబ్బతింటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణానికి వినియోగిస్తున్న ఇటుక, ఇసుక నాణ్యతగా వినియోగించడం లేదంటున్నారు. పాత ఎస్ఎల్ఆర్ ధరల ప్రకారం టెండర్ నిధులు కేటాయించడంతో కాంట్రాక్టర్లు సైతం పనులు నాణ్యతగా చేపట్టడం లేదు. దీంతో అధికారులు కూడ కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే పనులను వేగవంతంగా చేసి కనీసం వచ్చే నూతన జీపీ పాలకవర్గానికి భవనాన్ని అందించాలని కోరుతున్నారు.

**“పనులు వేగవంతం చేయిస్తాం**

నెహ్రూ నగర్ పంచాయతీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయుటకు చర్యలు తీసుకుంటాం. పనుల్లో నాణ్యత ప్రమాణాలు దెబ్బ తీనకుండ పనులు చేపడుతున్నాం. నాణ్యత పాటించకుంటే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం. – షరీఫ్, పంచాయతీ రాజ్, ఏఈఈ, బాల్కొండ

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



బోధన్‌లో సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ సభ్యులు



ఆర్మూర్‌లో ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ సభ్యులు

సాక్షి నెట్‌వర్క్: కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్టీయూ ప్రతినిధులు, ఉద్యోగ ఉపాధ్యాయులు కోరారు. ఈమేరకు సోమవారం వారు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో స్థానిక అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం పలువురు సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ స్థానంలో యూపీఎస్ స్కీంను ప్రవేశపెట్టిందని అందులో కాంగ్రెస్ ప్రభుత్వం చేరద్దన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, మండల బాధ్యులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



రెంజల్ తహసీల్దార్ కార్యాలయంలో..



బాల్కొండ తహసీల్దార్ కార్యాలయంలో...

## సిద్ధుల గుట్టపై ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో లింగానికి పంచామృతంతోపాటు బిల్వ పత్రాలతో అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకీసేవ నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలతోపాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

వేల్పూర్: మండలంలోని మోతె గ్రామంలో ఓ బాధిత కుటుంబానికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు భగవాన్‌దాస్, సురేష్, రాజేందర్, రాజేశ్వర్, మదన్, గంగారెడ్డి, సంజీవ్, రవికాంత్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే ‘ఏకచక్రేశ్వరుడు’

- బోధన్‌లో ప్రసిద్ధిగాంచిన ఏకచక్రేశ్వర ఆలయం
- రేపటి నుంచి ఆలయ ఆవిర్భావ ఉత్సవాలు ప్రారంభం



బోధన్‌లోని చక్రేశ్వర శివాలయం (ఇన్‌సెట్‌లో) ఆలయంలోని శివలింగం

బోధన్‌రూరల్(బోధన్):పట్టణంలోని ఏకచక్రేశ్వర ఆలయంలో కొలువైన ఏకచక్రేశ్వరుడు భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దైవంగా, మహిమాన్విత ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలోని లింగాన్ని త్రేతాయుగంలో పరశురాముడు ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పరమేశ్వరుడి భక్తుడైన పరశురాముడు తాను ఎక్కడికి వెళ్లిన శివాలయాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఏకచక్రపురం (బోధన్)ను సందర్శించిన పరశురాముడు నేడు చెక్కి చెరువుగా పిలిచే ప్రాంతంలో అధిక సమయం గడిపేవాడని చరిత్ర చెబుతోంది. ఆ సమయంలో ఈ చక్రేశ్వర ఆలయాన్ని నిర్మించి శివలింగాన్ని ప్రతిష్ఠించి నిత్యం పూజలు నిర్వహించేవాడని చరిత్రకారులు పేర్కొంటున్నారు.

**1959లో బయటపడ్డ ఆలయం..**

కాకతీయ పరిపాలనలో ముష్కరులు దక్షిణదేశ దండయాత్రకు పూనుకున్న సమయంలో వారి నుంచి ఆలయాన్ని రక్షించుకునేందుకు ఈ ప్రాంతం వారు మట్టితో ఆలయాన్ని కప్పివేసి ఉంటారని ప్రచారంలో ఉంది. 1959లో ఫిబ్రవరిలో (పుష్య బహుళ అమావాస్య రోజు) జరిపిన తవ్వకాల్లో ఆలయం బయటపడింది. నాలుగువైపులా ద్వారాలతో మండపం రూపంలో బయటపడిన ఈ ఆలయం అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఇందులో నాలుగు రాతి స్తంభాలు, పైన రాతికప్పు, మధ్యలో శివలింగం ఉన్నాయి. ఏకచక్రపురంలో వెలిసిన ఆలయం కావున ఆలయాన్ని అప్పటినుంచి ‘ఏకచక్రేశ్వర ఆలయం’ గా పిలుస్తున్నారు.కాలక్రమేన ఈ ఆలయానికి మూడు వైపులా గోడలు నిర్మించి పశ్చిమాభిముఖ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పశ్చిమాభిముఖి శివలింగం ఉండటం చాలా అరుదని ఈ ఆలయం మరింత ప్రసిద్ధిగాంచింది.

**66వ ఆవిర్భావ దినోత్సవం..**

ఏక చక్రేశ్వర ఆలయం 66వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆలయ కమిటీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నుంచి ఘనంగా జరుపనున్నారు. ఆలయంలో మూడు రోజులపాటు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయాధికారులు, పాలకవర్గం ప్రతినిధులు కోరుతున్నారు.

## సంక్షిప్తం

**పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ**

రుద్రూర్: కోటగిరిలో పీఆర్టీయూ డైరీని సోమవారం తహసీల్దార్ గంగాధర్ ఆవిష్కరించారు. ఎంఈవో శ్రీనివాసరావ్, పీఆర్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

**టీజీవీపీ క్యాలెండర్..**

బోధన్‌టౌన్(బోధన్): తెలంగాణ విద్యార్థి పరిషత్ క్యాలెండర్‌ను సోమవారం బోధన్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్ ఆవిష్కరించారు. నాయకులు మిసాలె నగేష్, ప్రసాద్, శివకుమార్, అరుణ్, అభిషేక్ లోకేష్, సూర్యలు ఉన్నారు.

**డీటీఎఫ్ క్యాలెండర్..**

బోధన్: పట్టణంలోని ఆజాంగంజ్ జీహెచ్ఎస్‌లో సోమవారం డీటీఎఫ్ (డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్) క్యాలెండర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ ఆవిష్కరించారు. అలాగే పట్టణం, మండలంలోని పలు ప్రభుత్వ బడుల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

**వెల్మల్ గ్రామంలో వైద్య శిబిరం**

నందిపేట్(ఆర్మూర్):మండలంలోని వెల్మల్ గ్రామంలో సోమవారం నందిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, వ్యాధులపై అవగాహన కల్పించారు.

**అంకాపూర్‌లో..**

పెర్కిట్(ఆర్మూర్):అంకాపూర్ గ్రామంలో సోమవారం మేముల లచ్చాగౌడ్‌సత్తెమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులు అందజేశారు. ట్రస్టు చైర్మన్ మేముల లింగాగౌడ్, వైస్ చైర్మన్ చంద్రకళ, వాసుగౌడ్, వినోద్ రెడ్డి, భూమన్న పాల్గొన్నారు.

**నీలా గ్రామంలో..**

రెంజల్(బోధన్): మండలంలోని నీలా గ్రామంలో సోమవారం బోధన్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులు అందజేశారు. 28మందికి మోతిబిందు ఉన్నట్లు గుర్తించామని, వారికి త్వరలో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు.

**విద్యార్థులకు షూస్ వితరణ**

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం గ్రామానికి చెందిన దుబ్బాక యాదాగౌడ్ సోమవారం షూస్ వితరణ చేశారు. ఆలూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కీన్ దిలీప్ క్రీడా సామగ్రిని అందజేశారు.

**పాఠశాలకు సౌండ్ సిస్టం..**

రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎఖార్‌పాష సోమవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టంను విరాళంగా అందించారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**సామాజిక సేవకుడికి అభినందన**

ఆర్మూర్‌టౌన్: పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు పట్వారి తులసికుమార్ ఇటీవల పుడమిరత్న జాతీయస్థాయి విశిష్టసేవ అవార్డు అందుకున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను కలవగా, వారు ఆయనను అభినందించారు.

**పెర్కిట్ హెచ్ఎంకు సన్మానం**

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ ఇటీవల జిల్లాస్థాయి ఉత్తమ హెచ్ఎంగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా పెర్కిట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.

**పెర్కిట్ వీడీసీ అధ్యక్షుడికి..**

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జీజీ ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం పెర్కిట్ విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ (వీడీసీ) నూతన అధ్యక్షుడు బచ్చేవాల్ భోజరాజ్‌ను జీజీ దేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ నివేదన్ పాల్గొన్నారు,

**విద్యార్థులకు అభినందన**

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఇటీవల జరిగిన జిల్లాస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబర్చారు. అలాగే విద్యార్థి పవన్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, హెచ్‌వోడీలు కిషోర్, లావణ్య, ఇన్‌చార్జి పీడీ లక్ష్మణ్‌శాస్త్రి, ఏవో తులసిరామ్, అధ్యాపకులు అభినందించారు.

**‘అక్రమాలను ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు’**

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ సీఎస్ఐ చర్చిలో జరిగిన అక్రమాలపై ప్రశ్నిస్తే తనను చంపేస్తామని బెదిరిస్తున్నారని సీఎస్ఐ చర్చ్ డీసీ మెంబర్ రాపల్లి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్మూర్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవానంద్ అనే వ్యక్తి ఎస్సీ సర్టిఫికెట్‌పై ఉద్యోగం చేస్తూ చర్చి నడపగా, కలెక్టరుకు ఫిర్యాదు చేస్తే సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారన్నారు. దీంతో స్టాలిన్ అనే వ్యక్తి తనను చంపేస్తానని బెదిరిస్తున్నారన్నారు. చర్చి నుంచి నాన్ క్రిస్టియన్లను తొలగించాలని డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి



బోధన్‌లో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి

బోధన్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. ప్రస్తుతం నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. బోధన్‌లోని మేడపాటి ప్రకాష్‌రెడ్డి స్వగృహంలో సోమవారం ఆయన నియోజకవర్గ స్థాయి ఆయా మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మేడపాటి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే పునాదని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించిన ఘనత కార్యకర్తలకే దక్కుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో మైలేజీ కోసం పాట్లు పడుతుందన్నారు. ఎడపల్లి మండలానికి చెందిన పార్టీ అనుబంధ మోర్చాలకు మండల కన్వీనర్లకు నియామక పత్రాలు అందించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, మండల అధ్యక్షుడు గోపికృష్ణ, ఇంద్రకరణ్, సరిన్, బాల్‌రాజ్, కందిగట్ల రాంచందర్, గోపి, సంగ్రాం పటేల్, రామరాజు, వినోద్, వంశీ, గంగాధర్, రాధ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నందిపేట్(ఆర్మూర్):మండలంలోని మల్లారం గ్రామంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.మండలంలోని మల్లారం గ్రామంలో మొట్టమొదట సంక్షేమ కార్యక్రమాల్ని ప్రారంభించడంపై ప్రజలందరూ సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, మొయిన్ పాషా, నరసింహ, శ్రీను, షఫీ, ఇమ్రాన్, నాగేష్, నసీర్ పాల్గొన్నారు.

## మందకృష్ణ చిత్రపటానికి..

వేల్పూర్:మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ చిత్రపటానికి సోమవారం సంఘ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని, సంబురాలు నిర్వహించారు. నాయకులు శివరాజ్, ప్రశాంత్, బాలకిషన్, రాహుల్, ప్రదీప్ ఉన్నారు.

## లీజు స్థలాల సమాచారం ఇవ్వండి

బోధన్: బోధన్ మున్సిపాలిటీ పరిధిలో 99 సంవత్సరాలు లీజుకు ఇచ్చిన స్థలాల వివరాలు ఇవ్వాలని సరస్వతీనగర్ కాలనీకి చెందిన నాగుల రవిశంకర్‌గౌడ్ కోరారు. సమాచార హక్కు చట్టం ప్రకారం పట్టణంలోని సబ్ కలెక్టర్ ఆఫీసులో అప్పీలు దరఖాస్తు అందించానని సోమవారం ఆయన తెలిపారు. తప్పుడు సమాచారంతో తప్పదోవ పట్టిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తులో పేర్కొన్నానని వెల్లడించారు.

## నియామకం..

**టెలికాం డైరెక్టర్‌గా బద్దం సాయిరెడ్డి**



నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని తల్వేద గ్రామానికి చెందిన బద్దం సాయిరెడ్డి జాతీయ టెలికం డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు నియామక పత్రాన్ని రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి ఆయనకు అందజేశారు. అనంతరం సాయిరెడ్డి ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. నాయకులు బండి నర్స గౌడ్, జగత్‌రెడ్డి పాల్గొన్నారు.

**బోధన్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా అంకిత్**

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపాలిటీ ప్రత్యేక పాలనాధికారిగా అదనపు కలెక్టర్ అంకిత్ బాధ్యతలను స్వీకరించినట్లు తెలిసింది. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో అదనపు కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం ఆయన బాధ్యతలను స్వీకరించినట్లు తెలిసింది.

**ఎడపల్లి మండల బీజేవైఎం అధ్యక్షుడిగా సాయి**



ఎడపల్లి(బోధన్): మండల బీజేవైఎం అధ్యక్షుడిగా మోత్రా సాయి నియమితులయ్యారు. సోమవారం ఆయనకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డీ మోహన్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. అలాగే మహిళా మోర్చా అధ్యక్షురాలిగా గొడుగు రాజ్యలక్ష్మి (జంలం), ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గుండా శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా బేగరి కోటేశ్వర్(ధర్మారం) ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా సేనావత్ రమేష్ (దుబ్బతండా), కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా పిట్ల రాములు నియమితులయ్యారు. మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, కందగట్ల రాంచందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక**



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని బ్రాహ్మణగల్లీ తర్ఫాకు చెందిన మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాదె గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా మహేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గాదె సందీప్, సంయుక్త కార్యదర్శిగా పాలకుర్తి గజేందర్, కోశాధికారిగా పాలకుర్తి మహేందర్, సలహాదారులుగా పాలకుర్తి పోశెట్టి, గాదె షెట్టి, సాయిరెడ్డి, గాదె లక్ష్మణ్, నడ్పి సాయన్న, సుధాకర్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గంగాధర్ రావ్ పట్వారీ, గంగాశంకర్ తదితరులు ఉన్నారు.

## వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | స్కైయ్ ఫోర్స్(హిందీ)-12.25 6.30, గేమ్ ఛేంజర్(తెలుగు)-3.10, పుష్ప-2(తెలుగు)-9.15 |
| స్క్రీన్-2 | సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00,10.00 |
| స్క్రీన్-3 | డాకు మహారాజు (తెలుగు)- 10.15, 10.10, హత్య(తెలుగు)-1.20, ఐ డెంటిటీ(తెలుగు)-4.25, గాంధీ తాత చెట్టు (తెలుగు)-7.40 |
| స్క్రీన్-4 | సంక్రాంతికి వస్తున్నాం - 12.00, 3.00, 6.00, 9.00 |

**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 11.00, 1.30, 4.30, 7.20, 10.00 |
| స్క్రీన్-2 | ఐడెంటిటీ(తెలుగు)-10.40, డాకు మహారాజు (తెలుగు)-4.30 10.20, గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20 |
| స్క్రీన్-3 | స్కైయ్ ఫోర్స్(హిందీ)- 11.00, 1.35, 7.30, 10.30 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00, 10.00 |
| స్క్రీన్-2 | స్కైయ్ ఫోర్స్(హిందీ)-10.50, 1.35, 7.25, 10.10, డాకు మహారాజు (తెలుగు)- 4.20 |
| స్క్రీన్-3 | తొలిమనను(తెలుగు)-11.05, గాంధీ తాత చెట్టు(తెలుగు)-2.10 8.00, గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40, హత్య (తెలుగు)-10.30 |
| స్క్రీన్-4 | డియర్ కృష్ణ(తెలుగు)-11.00 ఐడెంటిటీ (తెలుగు)-1.45 హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00 డాకుమహారాజు(తెలుగు)-7.20 పుష్ప-02(తెలుగు)-10.25 |
| లలితామహల్ | గేమ్ ఛేంజర్ (తెలుగు) |
| దేవి | డాకు మహారాజు (తెలుగు) |
| నటరాజ్ | స్కైయ్ ఫోర్స్(హిందీ) |
| విజయ్ | సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) |

**బంగారం ధరలు (10గ్రాములు)**

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 82,400 | వెండి(కిలో) | 94,800 |
| 22 క్యారెట్స్ | 76,035 | – నిజామాబాద్ బిజినెస్ | |

**మాంసం ధరలు**

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 200 |
| | | లైవ్ | 160 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 800 |